విశాలాంధ్ర అనకాపల్లి
పేజీ: 1
శుక్రవారం 20, సెప్టెంబర్, 2024

ఆక్రమణకు గురైన ఎర్రిగెడ్డ

- కబ్జాదారుడికి అండగా అధికారులు
- ప్రశ్నార్థకంగా సాగునీరు
- ఆందోళనలో రైతులు
- కన్నెత్తి చూడని రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: ఎర్ర వాయి ప్రాంతంలో వర్షా ధారంతో వ్యవసాయం చేస్తున్న రైతులకు పెదపూడి అగ్రహారం గ్రామానికి చెందిన అధికార పార్టీ నేత చేస్తున్న ఆగడాలతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. రైతులు వ్యవసాయం వదిలి కూలి పనులకు పోతున్నారు. ఎర్రవాయి ప్రాంతంలోని సోమనాయుడు చెరువుకు ప్రధాన నీటి వనరులు అందించే ఎర్రిగెడ్డ ఆక్రమణకు గురవడంతో ప్రకృతి ప్రసాదించే ఆ సాగునీటి వనరులను నిర్వీర్యమైపోతున్నాయి. ఎర్రి గెడ్డ పక్కన తనకు ఉన్న భూమితో పాటు గెడ్డను కూడా చదును చేసి సాగు చేసేస్తున్నాడు. ఈ విధంగా గెడ్డను ఆక్రమించడం వలన మిగిలిన రైతులకు నీటి సదుపాయం లేక చెరువుకు రావాల్సిన నీటిని చేరనీయకుండా చేస్తున్నారు. ప్రకృతిని వికృతంగా ధ్వంసం చేస్తున్నారు.

పెదపూడి అగ్రహారం రెవెన్యూలో గ్రామాన్ని ఆనుకొని ఉన్న ఎర్రగెడ్డపై ఆధారపడి అధికశాతం మంది రైతులు సాగు చేస్తున్నారు. రైతుల పంట పొలాలను ఆనుకొని ఉన్న ఈ గెడ్డ ప్రాంతంలో ఏ మాత్రం వర్షాలు కురిసినా ఆ నీరు ఈ గెడ్డ ద్వారా చెరువుల్లోకి చేరుతుంటుంది. ఆ నీటిని రైతులు సాగుకు వినియోగిస్తున్నారు. గత కొంతకాలం క్రితం పెదపూడి అగ్రహారం గ్రామానికి చెందిన అధికార పార్టీకి చెందిన నాయకుడు తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని తన భూమికి చేరువగా ఉన్న గెడ్డను సుమారు రెండు ఎకరాల వరకు ఆక్రమించి తన సాగులో కలిపేసుకున్న సరే సంబంధిత రెవెన్యూ అధికారులు గానీ ఇరిగేషన్ శాఖ అధికారులు గానీ చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని గ్రామ స్తులు వాపోతున్నారు. దీనివల్ల సాగునీటి వనరులు ఉన్న గెడ్డ కనుమరుగయ్యే పరిస్థితి దాపురిస్తోందని ఈ ఎర్రి గెడ్డ నీటి ఆధారంగా సాగును నమ్ముకున్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మితిమీరిన స్వార్థంతో ఈ గెడ్డ ప్రమాదంలో పడింది. ఎవరైనా అధికారి ప్రశ్నిస్తే డబ్బులతో వారి నోరు మూయించవచ్చునని ఆక్రమణదారుడు భావిస్తు న్నాడు. దీనికి కొంతమంది నాయకులు ఇప్పటివరకు సహకరిస్తూ వచ్చారని విమర్శలు ఉన్నాయి. కాసులకు కక్కుర్తిపడి వత్తాసు పలకడంతో ఆక్రమణదారుడి ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎర్రి గడ్డను రక్షించి పూర్వస్థితికి తీసుకురావాలని గ్రామానికి చెందిన రైతులు నైదాన పోతురాజు, నైదాన రాము కోరుతున్నారు.

రైతులందరూ ఈ-పంట నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర - గొలుగొండ: వ్యవసాయ రైతాంగం అంతా ఖరీఫ్ సీజన్లో తప్పనిసరిగా వారి యొక్క పంటలను నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి కే.సుధారాణి తెలిపారు. గురువారం వ్యవసాయ అధికారిని స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ రైతులు రైతు సేవ కేంద్రాలను వ్యవసాయ సహాయకులు ద్వారా తమ యొక్క పంటలను నమోదు చేయించుకోవాలన్నారు ఈ పంటలు నమోదు ను ఓటిపి ద్వారా గాని రైతు యొక్క వేలిముద్రలు తో గాని సేకరించి ఈ కేవైసీ చేయించుకోవాల్సి ఉంటుందన్నారు రైతులు ప్రతి ఒక్కరు సమీపంలో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో చేయించుకోవాలని అలా నమోదు చేయించుకున్న వారికే ప్రభుత్వం తరఫున వచ్చే రాయితీలు పంటల భీమా ధాన్యం కొనుగోలు ప్రకృతి వైపరీత్యాలు వలన పంట నష్టం ఏర్పడితే ఈ రైతులకు మాత్రమే వర్తిస్తాయన్నారు ఈ నమోదు ఈనెల 23 వరకు అవకాశం ఉందని రైతులందరూ కూడా ఈ కేవైసీ చేయించుకోవాలని వ్యవసాయ అధికారిని సుధారాణి తెలియజేశారు

వినాయకుడి లడ్డూ వేలం

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని బి.సింగవరం గ్రామంలో వరసిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి సమర్పించిన లడ్డును కమిటీ సభ్యులు వేలం వేశారు. ఈ లడ్డును గ్రామానికి చెందిన శరగడం సురేష్ 40 వేల రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శరగడం సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పెద్ద ఎత్తున స్వచ్ఛత హి సేవ ర్యాలీలు

విశాలాంధ్ర - నక్కపల్లి: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఓ శిరీష రాణి ఆధ్వర్యంలో మండలంలోని పలు పంచాయతీల్లో స్వచ్ఛత హే సేవ కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు ప్రదర్శనలు గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపడుతూ అవగాహన కల్పించారు. మండలంలోని వేంపాడు, దేవవరం, చిన్న

దొడ్డిగల్లు గ్రామాల్లో సర్పంచులు గొర్ల రాఘవ కుమారి, నరసింహమూర్తి, ఏడిద రత్నం, గాలింక చంద్రరావు తదితరుల సారథ్యంలో కార్యదర్శులు వివివి రాజశేఖర్, మజ్జి శ్రీనివాసరావు, సాయి లక్ష్మి తదితరులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గ్రామాల్లో ప్రదర్శనలు చేపట్టగా ఎండిఓ వి.శ్రీనివాసరావు పలు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

భారీ వర్షంతో సేద తీరిన ప్రజలు

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మండలంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. రోజంతా ఎండతో అల్లాడిన ప్రజానీకానికి సాయంత్రం ఉపశమనం లభించింది. వేసవిని తలపించే విధంగా సాయంత్రం వరకు ఎండ కాసింది.ఆ తర్వాత ఒక్కసారిగా వాతావరణం మారిపోయి ఉరుములు మెరుపులు పిడుగుల తో కూడిన భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వాతావరణం చల్లబడింది.

హైస్కూల్ విద్యార్థులకు ఆటల పోటీలు

విశాలాంధ్ర - కే.కోటపాడు: ఈనెల 20, 21 తేదీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించనున్నారు. అండర్ 14, 17 విభాగాల్లో విద్యార్థులకు కబడ్డీ, కోకో, వాలీబాల్, షటిల్, చెస్, యోగా, రన్నింగ్ తదితర క్రీడలను ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి మండలంలో ఉన్న ఏడు జిల్లా పరిషత్ హైస్కూల్స్ నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నియోజకవర్గ స్థాయిలో జరుగు పోటీలకు ఎంపిక చేస్తారు. మండల స్థాయి ఆటలు పోటీలు వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలోని వేంపాడు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న రేబాక ఫీడర్ నందు మరమ్మత్తుల నిమిత్తం పలు గ్రామాలకు వెళ్లే ప్రదేశాల్లో మరమ్మతులు కారణంగా విద్యుత్తుకు కొంత స్వల్ప అంతరాయం ఏర్పడుతుందని ఏఈ కృష్ణ శు క్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి 1 గంటల వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని ఇది వినియోగదారులు గమనించాలని కోరారు.

భారీ అన్న సమారాధన

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండల కేంద్రం ఎస్. రాయవరం లో భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. గ్రామంలోని కర్రి వీధిలో దుర్గాదేవి గుడి వద్ద వినాయకుడుని పెట్టారు. ఈ సందర్భంగా నిర్వాహకులు భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో గ్రామంలోని భక్తులు వచ్చి అన్న ప్రసాదాలను స్వీకరించారు. అనంతరము లడ్డు వేలంపాట జరిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడలతో ఆరోగ్యం

విశాలాంధ్ర - పాయకరావుపేట: క్రీడలతో విద్యార్థులు ఆరోగ్యంగా ఉండవచ్చని జడ్పీటిసి లంకా సూర్యనారాయణ అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండల స్థాయి ఆటల, పోటీలను ఆయన ప్రారంభించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల నుండి అండర్ - 14, అండర్ - 17 బాలుర, బాలికలకు కబడ్డీ, చెస్, వాలీబాల్, యోగ తదితర ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కే.ఎన్. గాంధీ, మండల కోఆర్డినేటర్ రత్నాలమ్మ, టి.రవికుమార్, రహమాన్, రవి, కన్నారావు, చిన్న, సతీష్, శ్యామ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సుగర్ ఫ్యాక్టరీ కార్మికుల బకాయిలు తక్షణమే చెల్లించాలి

విశాలాంధ్ర - చోడవరం: ది.చోడవరం సహకార చక్కెర కర్మాగారం (గోవాడ) లో పని చేస్తున్న కార్మికులకు దీర్ఘకాలంగా చెల్లించాల్సిన వేతన బకాయిలు తక్షణమే చెల్లించాలని ఫ్యాక్టరీ గుర్తింపు యూనియన్ అధ్యక్షుడు కె.భాస్కరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఫ్యాక్టరీ ఆవరణలో కార్మికులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు భాస్కర రావు మాట్లాడుతూ మేనేజ్మెంట్ దీర్ఘకాలంగా చెల్లించ వలసిన బకాయిలు సుమారు గా రూ.3 కోట్లకు పైగా చెల్లించవలసి యున్నదన్నారు. గడచిన ఆరు నెలలుగా రీకాల్ లేక కార్మికుల జీవనం దుర్భరం గా తయారు అయ్యిందని, ఇటు వంటి కష్ట కాలంలో కార్మికులను ఆదుకునే చర్యలు తీసుకుని తక్షణం వారికి రావలసిన బకాయలు చెల్లించాలని వారు కోరుతున్నారు. యూనియన్ నాయకులు భాస్కర రావు ఆధ్వర్యంలో ఎం.డి.ను కలసి వినతి పత్రం అందజేశారు. దీనిపై యాజమాన్యం సరైన హామీ ఇవ్వని కారణంగా కార్మికులు

మూకుమ్మడిగా నిరసన చేపట్టారు. కార్మికులు అత్యంత ఆందోళన మధ్య బకాయిలు చెల్లింపునకు ఎం.డి. సానుకూలంగా స్పందించి కార్మికులకు హామీ ఇవ్వడం తొ కార్మికులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమం లో ఏరువాక నారాయణ రావు, రాపేటి జగన్నాథ రావు, నాని బాబు, నూకరాజు, బండి శ్రీను, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక అవార్డులకు దరఖాస్తుల స్వీకరణ

జిల్లా పర్యాటక అధికారి ఎస్వీఎస్ సుబ్బలక్ష్మి

విశాలాంధ్ర - అనకాపల్లి: ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 27న నిర్వహించే కార్యక్రమంలో అవార్డుల ప్రధానం కోసం 2023- 24 సంవత్సరానికి అర్హులైన పర్యాటక రంగాల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పర్యాటక అధికారి శ్రీమతి ఎస్వీఎస్ సుబ్బలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 38 విభాగాల నుంచి 41 అవార్డులకు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తులను టూరిజం వెబ్సైట్ www.aptourism.gov.in నుంచి డౌన్లోడ్ చేసుకుని పూర్తి చేసిన తర్వాత ఎపి టూరిజం అథారిటీ, 5వ ఫ్లోర్, స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, ఆటోనగర్, విజయవాడ చిరునామాకు ఈ నెల 22లోగా అందజేయాలని కోరారు. ఉత్తమ హెూటల్ (5 స్టార్, డీలక్స్), ఉత్తమ హెూటల్ (5 స్టార్, 4 స్టార్, 3 స్టార్), ఉత్తమ బడ్జెట్ హెూటల్, బెస్ట్ వే సైడ్ ఎమినిటీస్, ఉత్తమ హరిత హెూటల్, ఉత్తమ పర్యావరణ అనుకూల హెూటల్, ఉత్తమ థీమ్ ఆధారిత రిసార్ట్, హెూటల్లోని ఉత్తమ రెస్టారెంట్, ఉత్తమ థీమ్ రెస్టారెంట్, ఉత్తమ స్టాండ్-అలోన్ రెస్టారెంట్, ఉత్తమ చెఫ్, ఉత్తమ చెఫ్ (ఆంధ్రా వంటకాలు), ఉత్తమ స్టాండ్-ఒంటరి కన్వెన్షన్ సెంటర్, బెస్ట్ యూనిక్ టూరిజం ప్రాజెక్టు, టూరిస్టు డెస్టినేషన్ ఉత్తమ పౌర నిర్వహణ (పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు), ఆంధ్రప్రదేశ్ లో పర్యాటకాన్ని ప్రోత్సహించే ఉత్తమ జిల్లా (కలెక్టర్), ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ బీచ్, ఉత్తమ టూరిస్ట్ ఫ్రెండ్లీ రైల్వే స్టేషన్, సినిమా షూటింగ్ ఉత్తమ స్థానం, ఉత్తమ పర్యాటక అనుకూల విమానాశ్రయం, బెస్ట్ టూరిస్టు ఫ్రెండ్లీ బస్ స్టాండ్, స్థానిక పర్యాటక ప్రాజెక్టులు, టూరిజం ప్రాజెక్టు ఉత్తమ సమగ్ర అభివృద్ధి, ఉత్తమ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్, ఉత్తమ ట్రావెల్ ఏజెంట్, ఉత్తమ ట్రావెల్ ఏజెంట్ (బోటింగ్), ల్యాండ్, ఏరో, వాటర్ స్పోర్ట్స్ కోసం బెస్ట్ అడ్వెంచర్ ఇన్బౌండ్ టూర్ ఆపరేటర్ (డొమెస్టిక్), అత్యంత వినూత్నమైన ఇన్బౌండ్ టూర్ ఆపరేటర్ (దేశీయ), టూరిజాన్ని ప్రమోట్ చేస్తున్న బెస్ట్ ఎమర్జింగ్ ట్రావెల్ కంపెనీ, ఉత్తమ పర్యాటక విద్యా సంస్థ, రచన/ప్రచురణలో శ్రేష్ఠత, ఉత్తమ టూరిస్ట్ గైడ్, ఏపీ టూరిజంపై ఉత్తమ చిత్రం, ఉత్తమ పర్యాటక ప్రమోషన్ కొలేటరల్ పబ్లిసిటీ మెటీరియల్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యొక్క అత్యంత వినూత్న వినియోగం/ఉత్తమ టూరిజం వెబ్సైట్/పోర్టల్ ప్రమోటింగ్, ఆంధ్రప్రదేశ్ కళ, సంస్కృతి ద్వారా పర్యాటక ప్రచారం, ఎపి టూరిజాన్ని ప్రోత్సహించే ఉత్తమ బ్లాగర్/సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ విభాగాలకు అవార్డులు అందజేయనున్నట్టు వివరించారు.

అట్టహాసంగా ప్రారంభమైన క్రీడా పోటీలు

విశాలాంధ్ర - రావికమతం: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం టోర్నమెంట్ కం సెలక్షన్స్ ను ఎండిఓ వెంకన్న బాబు తో పాటు సూపర్ సర్పంచ్ గెంజి మోది నాయుడు ప్రారంభించారు. మూడు రోజులు పాటు నిర్వహించే ఈ పోటీలలో భాగంగా గురువారం అండర్ 14 బాలుర పోటీలు జరిగాయి. వాలీబాల్ విభాగంలో ప్రథమ స్థానం రావికమతం హైస్కూల్ విద్యార్థులు, ద్వితీయ స్థానంలో చినపాచీలే హై స్కూల్ విద్యార్థులు పై కైవసం చేసుకున్నారు. అలాగే కబాడీ పోటీలలో మొదటి స్థానం చిన పాచిల హైస్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానంలో రావికమతం హై స్కూల్ జట్టు నిలిచింది. కోకోలో వరుసగా ప్రథమ ద్వితీయ స్థానాలు మేడివాడ, చిన పాచిల హైస్కూల్ జట్లు సాధించుకున్నారు. షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రథమ స్థానం టి. అర్జాపురం హైస్కూల్, ద్వితీయ స్థానం కొత్తకోట హై స్కూల్ జట్లు కైవసం చేసుకున్నాయి. చదరంగం పోటీలలో మొదటి స్థానంలో కొత్తకోట హై స్కూల్ విద్యార్థులు, ద్వితీయ స్థానం మరిపాక మోడల్ స్కూల్ విద్యార్థులు కు దక్కెయి. ఈ కార్యక్రమంలో సూపర్ ఎంపిటిసి వేపాడ నాగేశ్వరరావు,స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ భూసాల అప్పారావు, ప్రధానోపాధ్యాయులు టి.మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీలకు కన్వీనర్ గా రాధిక జిల్లా పరిషత్ హై స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మణరావు వ్యవహరించారు.

ఫార్మా, సెజ్ కార్మికుల భద్రతకై సీపీఎం రక్షణ యాత్ర

విశాలాంధ్ర - మునగపాక: ఫార్మా, సెజ్లలో కార్మికులకు భద్రత కల్పించాలనే లక్ష్యంతో సీపీఎం ఆధ్వర్యంలో కార్మికుల భద్రతపై చేపడుతున్న రక్షణ యాత్ర బుధవారం మధ్యాహ్నం మునగపాక చేరుకుంది. యాత్ర ఈనెల 20 వరకు జరుగుతుందని, 20న అత్యు తాపురంలో బహిరంగ సభ జరుగుతుందని దీనిని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు కె.లోకనాథం మాట్లాడుతూ ప్రభుత్వ, యాజమాన్యాల నిర్లక్ష్యంతో ఇటీవల అచ్యుతాపురం ఎసెన్షియా ఫార్మా కంపెనీలో ప్రమాదంలో 17 మంది కార్మికులు మరణించి, 40 మంది వరకు క్షతగాత్రులు అయ్యారన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో వివిధ పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించాలని, దీనికోసం ప్రభుత్వాలు, యాజమాన్యాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్తో ఈ రక్షణ యాత్ర జరుగుతోందని కార్మికులు, ప్రజలు పాల్గొని జయప్రద చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వి.వి.శ్రీనివాసరావు, శంకరరావు, శివాజీ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మూడవరోజు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మండలంలో వడ్డాది గ్రామంలో 3వ రోజు పంచాయతీ ఈవో లోవరాజు ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా ర్యాలీ కస్తూరిబాయ్ స్కూలు విద్యార్థులతో నిర్వహించారు. ఈవో లోవరాజు మాట్లాడుతూ మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. నేను పరిశుభ్రంగా ఉంటాను నా చుట్టుపక్కల వాళ్ళు కూడా పరిశు భ్రతంగా ఉంచుతాను అనే నినాదాలు చేశారు. రోడ్లపై చెత్త ఎవరు వేయకూడదన్నారు. ఆ చెత్తతో ఎరువు వేస్తే పంటలు మంచిగా పండుతాయి అన్నారు. దేశ సేవ ప్రధానమంత్రి మోడీ అభిప్రాయాన్ని ఆశయాన్ని నిలబెడదామన్నారు. మన ఆరోగ్యంగా ఉంటే మన దేశం అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, కస్తూర్బా ప్రత్యేక అధికారి కోసూరి అన్నపూర్ణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహాకవి గురజాడ అప్పారావు జయంతి వేడుకలకు ఏర్పాట్లు

విశాలాంధ్ర - యస్. రాయవరం: మహాకవి గురజాడ వెంకట అప్పారావు జన్మస్థలం ఎస్ రాయవరంలో 162 వ జయంతి వేడుకలు ఏర్పాట్లను చేస్తున్నారు. గురజాడ అప్పారావు 1862 సెప్టెంబర్ 21వ తేదీన ఎస్. రాయవరం గ్రామంలోని జన్మించడం జరిగింది. ఈ గ్రామంలోని గురజాడ కుటుంబ సభ్యులు ఉద్యోగరీత్యా నివాసం ఉండేవారు గురజాడ గుర్తుగా గురజాడ ఫౌండేషన్ 1981లో ఏర్పాటుచేసిన నుండి పలు కార్యక్రమాలను ప్రతి సంవత్సరము నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా 21వ తేదీన జరిగే గురజాడ అప్పారావు జయంతిని పురస్కరించుకొని గురజాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు పోటీ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి గురజాడ జయంతి నాడు కుటుంబ సభ్యులు హాజరవుతారని గురజాడ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.

వరి పొలాలు పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండలంలోని సర్వసిద్ధి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కొక్కిరాపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు వరి పొలాలను పరిశీలించారు గురువారం పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ ఏబీయం, మండల వ్యవసాయ అధికారి సౌజన్య, డియర్ సి వ్యవసాయ అధికారులు విజేత, దినకర్ బృందం వరి నాట్లు వేసిన పొలాలను పరిశీలించి రైతులకు పలు చూసిన చేశారు. వాతావరణం బట్టి పొడ తెగులు వచ్చే అవకాశం ఉండడంతో రైతులు నారుమడి చుట్టూ గుడ్లపై ఉన్న కొలువును తొలగించి నివారణకు హెక్సా కొనజోల్ రెండు మిల్లీలీటర్ల లీటర్ నీటికి చొప్పున కలిపి పిచ్చికారి చేయాలన్నారు. అనంతరం పలు చూచన చేసి శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

చెట్టును తొలగించి అమ్మేసిన వ్యక్తిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణంలోని లింగాలతోట కాలనీ 5వ లైన్లో పంచాయతీకి చెందిన సుమారు 30 సంవత్సరాల వయస్సు ఉన్న నేరేడు చెట్టును తొలగించి, అమ్మేసిన వ్యక్తిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఇంచార్జ్ పంచాయితీ కార్యదర్శి సిహెచ్. రవికుమార్ వర్మ తెలిపారు. గెడ్డమూరి నానాజీ, మరికొందరు కలిసి పంచాయతీకి చెందిన చెట్టును తొలగించి, అమ్మేస్తున్న సందర్భంలో సమాచారం తెలుసుకొని సిబ్బందిని పంపించి అడ్డుకొనగా, సిబ్బందిని దుర్భాషలా డుతూ నీకు దిక్కున్న చోట చెప్పుకో అని దౌర్జన్యంగా నరికిన కలపను తరలించారని తెలిపారు. ప్రభుత్వ స్థలంలోని చెట్లను నరకడం వాల్టా చట్టం ప్రకారం నేరమని, కలపను పంచాయితీకి తరలిస్తామని చెప్పినా, తరలించకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గెడ్డమూరి నానాజీ పై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి రవికుమార్ వర్మ తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విశాలాంధ్ర
అనకాపల్లి
పేజి:2
శుక్రవారం 20, సెప్టెంబర్, 2024

పేదల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్

విశాలాంధ్ర - మధురవాడ: చాలీచాలని ఆదాయంతో బతుకు బండిని లాగే పేదల ఆకలి తీర్చేందుకే అన్నా కేంటీన్లను గత ప్రభుత్వం నిలిపి వేస్తే వాటిని పేదల కోసం ప్రారంభిస్తున్నామని మాజీ మంత్రి, తాజా భీమిలి యమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. గురువారం సాయంకాలం 8 గం. ప్రాంతంలో జీవీయంసీ 5వ వార్డు పరిధి మారికవలస కోలనీ జాతీయ రహదారి కూడలి వద్ద అన్నా కేంటిన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జనసేన భీమిలి ఇన్చార్జ్ పంచకర్ల సందీప్, టిడిపి ఇన్చార్జ్ కోదాడ రాజబాబు,5వ వార్డు కార్పొరేటర్ ముల్లి హేమలత,8వ వార్డు కార్పొరేటర్ టీడీపి నాయకులు మొల్లి లక్ష్మణరావు, బోయి శీను, తదితరులతోపాటు, అధిక సంఖ్యలో కూటమి కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

వెల్డింగ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్థికసాయం

విశాలాంధ్ర - ఆనందపురం: విశాఖ వెల్డింగ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మారికవలస ఏరియాకి చెందిన ఆర్.నర్సింగ్ రావుకు 5 వేల రూపాయల నగదును ఆర్థికసాయం అందించారు. నర్సింగరావు యాక్సిడెంట్లో గాయపడ్డాడు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ రఘు, అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ విజయ్, ఆనందపురం ఇన్‌చార్జి వెన్ని అప్పలరాజు, ముగడ శ్రీను, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కళాశాలలో కమిటీ సభ్యుల తనిఖీ

విశాలాంధ్ర - విశాఖపట్నం: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలోని కంప్యూటర్‌సైన్స్, ఐటి, ఎలక్ట్రికల్, మెకానికల్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాలకు కమిటీ సభ్యులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విభాగాలలో బోధన, బోధనేతర సిబ్బంది హాజరు, తరగతుల నిర్వహణ జరుగుతున్న విధానం ప్రత్యక్షంగా పరిశీలించారు. రెక్టార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు,అకడమిక్ డీన్ ఆచార్య కె.ఈశ్వర్ కుమార్, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విభాగాలను తనిఖీ చేసిన వీసీ

విశాలాంధ్ర - విశాఖపట్నం: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల పరిధిలో పలు విభాగాలను ఏయూ వీసీ ఆచార్య జి.శశిభూషణ రావు గురువారం ఉదయం తనిఖీ చేశారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహా రావుతో కలిసి సోషల్ సైన్సెస్ భవనం లోని సోషల్ వర్క్, సోషియాలజీ, జర్నలిజం విభాగాలలో ఆకస్మికంగా పరిశీలించారు. తరగతులు జరుగుతున్న విధానం, హాజరు పట్టికలు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. గ్లోబల్ వర్సిటీగా ఏయూ నిలుస్తోందని అన్నారు. పలువురు విదేశీ విద్యార్థులు ఈ విభాగాలలో విద్యను అభ్యసించడం పట్ల వీసీ ప్రత్యేకంగా విద్యార్థులను అభినందించారు. వీసీ వెంట అసిస్టెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీమన్నారాయణ ఉన్నారు.

అట్టహాసంగా 19వ దివ్య కళా మేళా ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఆంధ్ర విశ్వకళాపరిషత్ మెరైన్ మైదానంలో 11 రోజుల పాటు నిర్వహించనున్న 19వ దివ్య కళా మేళా గురువారం సాయంత్రం అట్టహాసంగా ప్రారంభమయ్యింది. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై మేళాను ప్రారంభించారు. దేశంలోని 20 రాష్ట్రాల నుంచి 100 మంది కళాకారులు హాజరై ఆహార, సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులు, వజ్రాభరణాలు, పరికరాలు, దుస్తులు తదితరల ఉత్పత్తులను ప్రదర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రతినిధులు స్టాళ్లను సందర్శించి అక్కడ ప్రదర్శించిన ఉత్పత్తులను పరిశీలించారు. కళాకారులతో మాట్లాడి వారు తయారు చేసిన ఉత్పత్తుల విశేషాలను అడిగి తెలుసుకున్నారు. మేళాలో భాగంగా దివ్యాంగులకు ఉపకరణాలు అందజేశారు. పలువురికి రుణ సదుపాయం కల్పిస్తూ పత్రాలు అందజేశారు. మేళాకు వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, సాధారణ పౌరులు విచ్చేశారు. ఈ సందర్భంగా వివిధ పాతశాలల నుంచి వచ్చిన దివ్యాంగ విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు

చేసి అందరినీ అలరించారు. ఈ మేళా 29వ తేదీ వరకు 11 రోజుల పాటు కొనసాగుతుంది.

అప్పన్న నిత్యాన్న పథకానికి రూ.5 లక్షలు విరాళం

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి నిత్యాన్న ప్రసాద పథకానికి హైదరాబాద్, బంజారాహిల్స్‌కు చెందిన బి.శివరామకృష్ణ నగదు రూపంలో రూ.5,00,000/-లను విరాళంగా సూపరింటెండెంట్ కనకరాజు, గుమాస్తా సూర్య నారాయణలకు అందజేశారు. ఆలయ మర్యాదల ప్రకారం దాతకు స్వామివారి ప్రత్యేక దర్శనం, వేద ఆశీర్వచనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారికి భక్తులు, దాతలు ఏమైనా వస్తువులు, ధన, చెక్కు, డిడి రూపేణా విరాళం ఇస్తే రశీదు పొందాలన్నారు. వివరాలకు 9491000635ను సంప్రదించాలని ఈఓ తెలిపారు.

కనీస పించన్ అమలు చేయాలి

భారతీయ మజ్దూర్ సంఘ్ డిమాండ్

విశాలాంధ్ర - బిఅనకాపల్లి: దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులకు కనీస పింఛన్ ఐదు వేలు ఇవ్వాలని భారతీయ మజ్దూర్ సంఘ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోకివాడ శ్రీరాములు డిమాండ్ చేశారు. గురువారం బి ఎం ఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద కార్మికులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ. ఈపీఎఫ్ 95 ప్రకారం దేశవ్యాప్తంగా 78 లక్షలు కార్మికులకు కేవలం వేయి రూపాయలు మాత్రమే పింఛను అందుతుందని, దీనిని 5 వేలకు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పింఛన్ దారులకు అందరికీ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారతి వైద్య సదుపాయం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికులకు నామాత్రము పింఛన్ మాత్రమే వచ్చేదని బిఎంఎస్ పోరాట ఫలితంగా వెయ్యి రూపాయలకు చేరుకుందన్నారు. ఆధారంగా కార్మికులకు కరువు భత్యము ధరలను బట్టి పెంచుతూ ఉండాలని కోరారు. ఇటీవల ముంబైలో జరిగిన బిఎంఎస్ సర్వసభ్య సమావేశంలో ఈ విషయంపై దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేపట్టాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. ముందుగా ప్లే

కార్డ్స్, బ్యానర్స్ పట్టుకొని, నినాదాలు చేసుకుంటూ ర్యాలీగా చేరుకుని అనంతరం ఆర్డిఓ చిన్ని కృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బొట్ట రమణ, కూంద్రపు సతీష్, బురద తాతబాబు, గొర్లి నాగభూషణం, కుంచు రాజు, అంతర్వేది బాబు, బండారు నరసింహమూర్తి, గంగిరెడ్ల నరేష్, పైల రమేష్, రెడ్డి శ్రీను, కార్మికులు పాల్గొన్నారు.